WANTED
ప్రభాత సూర్యుడు
www.prabhathasuryudu.com
రిపోర్టర్స్ కావలెను
తెలుగు పత్రికారంగ చరిత్రలో ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి సమకాలీన అంశాలను సంక్షిప్తంగా అందిస్తూ... ప్రజాధరణ పొందుతున్న ప్రభాత సూర్యుడు జాతీయ దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా ఇన్‌ఛార్జీలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
కనీస విద్యార్హత, సమకాలీన సమస్యలపై అవగాహన.. తెలుగు భాషపై ప్రావీణ్యం కలిగిన అభ్యర్థులు సంప్రదించగలరు. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
prabhathasuryudueditor@gmail.com
94940 54338
https://youtube.com/@PrabhathaSuryuduNews

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

ప్రచురణ :తెలంగాణ , సంపాదకులు :చెరుకు ఉపేందర్ , సోమవారం - 16 - సెప్టెంబర్ - 2024 ,
సంపుటి 02, సంచిక : 13, పేజీలు -4 వెల రూ.5/-

ప్రధాని మోదీ కుటుంబంలోకి
కొత్త సభ్యుడు 'దీప్ జ్యోతి'..

న్యూఢిల్లీ : ఢిల్లీలోని లోక్ కల్యాణ్ మార్గ్ లోని ప్రధాని నరేంద్ర మోదీ నివాసానికి శనివారం కొత్త సభ్యుడు వచ్చాడు. ఆ సభ్యుడి వివరాలను ప్రధాని మోదీ సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లో పంచుకున్నారు. ఒక వీడియోను కూడా షేర్ చేశారు.'గావ్: సర్వసుఖా ప్రద:' అనే లేఖనాన్ని ప్రస్తావిస్తూ తన కుటుంబంలోకి కొత్త వ్యక్తి రాకను ప్రధాని మోదీ ప్రస్తావించారు. "'గావ్ సర్వసుఖ్ ప్రదాహ్' అని మిగతా..2లో

పదేళ్లు అధికారంలో ఉంటాం: సీఎం రేవంత్‌రెడ్డి

'ప్రాఫెట్ ఫర్ ద వరల్డ్' పుస్తకావిష్కరణలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: రాష్ట్రంలో ప్రజలు వరుసగా రెండుసార్లు అవకాశం కల్పిస్తూ వస్తున్నారని, తాము కూడా పదేళ్ల పాటు అధికారంలో ఉండి మంచి పాలనతో పేదల అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. హైదరాబాద్‌లోని ఒక హోటల్‌లో ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షుడు మౌలానా ఖలీద్ సైఫుల్లా రహ్మానీ రచించిన మిగతా..2లో

అందమైన జమ్మూకశ్మీర్‌ను దారుణంగా దెబ్బతీశాయి

ఇక్కడి ప్రజల భవిష్యత్తును నాశనం చేశాయి

మేము కేంద్రంలో అధికారంలోకి వచ్చాక పరిస్థితి మారింది

వారసత్వ రాజకీయాలే పెనుశాపం

ఈ రకమైన గుండాగిరి పదేళ్లలో ఎప్పుడూ లేదు

- నగర ప్రజల మీద సీఎం రేవంత్ కక్ష గట్టారు

హైదరాబాద్ : బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేసి పోలీసులే దాడి చేయించారని కేటీఆర్ ఆరోపించారు. శనివారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన..తొమ్మిదిన్నర నెలలుగా అసమర్థుడి జీవనయాత్రలా

"సీఎంగా కాదు.. ఒక అక్కగా వచ్చాను"

దోషులపై చర్యలు
ఇదే చివరి ప్రయత్నం
మీ డిమాండ్లు పరిశీలిస్తాం..
నిరసన విరమించబోమన్న వైద్యులు
- వైద్యుల శిబిరం వద్ద మమత బెనర్జీ

కోల్‌కతా: పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కోల్ కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్లో జరిగిన అత్యాచారం, హత్య కేసుకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న వైద్యులను కలవడానికి శనివారం కోల్ కతాలోని స్వాస్థ్య భవన్ కు చేరుకున్నారు. సమస్య పరిష్కారానికి వైద్యులను సంప్రదించడానికి ఇదే చివరి ప్రయత్నం అని ఆమె నిరసనకారులతో చెప్పారు.తమ డిమాండ్లను పరిశీలించి ఎవరైనా దోషులుగా తేలితే చర్యలు తీసుకుంటామని ఆమె వైద్యులకు హామీ ఇచ్చారు. సాల్ట్ లేక్ లోని స్వాస్థ్య భవన్ వెలుపల 'మాకు న్యాయం కావాలి' అనే నినాదాల మధ్య నిరసన తెలుపుతున్న వైద్యులను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. తాను ముఖ్యమంత్రిగా కాకుండా మీ 'దీదీ' (సోదరి)గా మిమ్మల్ని మిగతా..2లో

'హైడ్రా'కు చట్టబద్ధత.. వచ్చే నెలలోనే ఆర్డినెన్స్

హైదరాబాద్ : హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ప్రకటన చేశారు. త్వరలోనే తమ హైడ్రా విభాగానికి చట్టబద్ధత కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్‌ను విడుదల చేస్తుందని ఆయన వెల్లడించారు. హైడ్రా చట్టబద్ధతపై ప్రశ్నలు సంధిస్తున్న వారికి అతిత్వరలోనే సమాధానం లభిస్తుందని రంగనాథ్ చెప్పారు. అక్టోబరులోగా ఆర్డినెన్స్ విడుదలయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈవివరాలను వెల్లడించారు. తాజ్‌మహల్ ప్రధాన గుమ్మటం నుంచి నీటి లీకేజీ..ఆర్డినెన్స్ వచ్చాక హైడ్రాకు కొన్ని విశేష అధికారాలు కూడా లభిస్తాయని హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెప్పారు. అక్టోబరులో ఆర్డినెన్స్ విడుదలవుతుందని..అది జరిగిన ఆరు వారాల తర్వాత అసెంబ్లీలో హైడ్రా బిల్లును ప్రవేశపెడతారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలోని అన్ని మున్సిపాలిటీలు, నీటిపారుదల విభాగాలు, రెవెన్యూ శాఖకు హైడ్రా సహాయ సహకారాలను అందిస్తుందని ఆయన తెలిపారు. మిగతా..2లో

వైసీపీకి రాజినామా టీడీపీ పార్టీ కండువాలు కప్పుకోలేదా..!!

విజయవాడ :ప్రభుత్వం మారిపోవడంతో వైసీపీలో పదవులు అనుభవించిన వారందరూ టీడీపీ వైపు చూస్తున్నారు. ఇప్పటికే కొందరు ఎమ్మెల్సీలు,రాజ్యసభ సభ్యులు పదవులకు రాజీనామా చేసి టీడీపీలో చేరుతామని ప్రకటించారు.ఇదే సమయంలో

ఒకేసారి ఆరు వందేభారత్ రైళ్లను ప్రారంభించిన ప్రధాని మోదీ

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ ఒకేసారి 6 వందేభారత్ రైళ్లను ప్రారంభించారు. మోదీ ఝార్ఖండ్ లోని టాటా నగర్ జంక్షన్ రైల్వే స్టేషన్ టాటానగర్-పాట్నా వందేభారత్ రైలును ప్రారంభించారు. అదే సమయంలో మరో ఐదు రైళ్లను కూడా వర్చువల్ విధానంలో ప్రారంభించారు. మిగతా ఐదు రైళ్లు... భాగల్ పూర్-దుమ్కా-హౌరా... బ్రహ్మపూర్-టాటానగర్... గయ-హౌరా... దేవగఢ్-వారణాసి... రూర్కేలా-హౌరా మార్గాల్లో నడుస్తాయి. తన పర్యటన సందర్భంగా మోదీ టాటా నగర్ రైల్వే స్టేషన్ వద్ద పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. దాదాపు రూ.660 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. మోదీ టాటా నగర్ లో భారీ రోడ్ షోలో పాల్గొనాల్సి ఉన్నప్పటికీ, భారీ వర్షం కారణంగా ఆ రోడ్ షో రద్దయింది.

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ కు పదేళ్లు అధికారం దక్కలేదు

- పీసీసీ చీఫ్ గా బాధ్యతలు చేపట్టిన మహేశ్ కుమార్ గౌడ్
- కార్యక్రమంలో ప్రసంగించిన సీఎం రేవంత్ రెడ్డి
- ఇచ్చిన మాటకు కట్టుబడి సోనియా తెలంగాణ ఇచ్చారని వెల్లడి
- గత పదేళ్లు తెలంగాణ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని వ్యాఖ్యలు

హైదరాబాద్: తెలంగాణ పీసీసీ చీఫ్ గా బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ... ఇచ్చిన మాటకు కట్టుబడి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని వెల్లడించారు. కానీ, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ కు పదేళ్ల పాటు అధికారం దక్కలేదని అన్నారు. గత పదేళ్లు తెలంగాణ ప్రజలు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ఎన్నో పోరాటాలు చేసిన అనంతరం, తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తీసుకువచ్చామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ విజయంలో కార్యకర్తలదే కీలకపాత్ర అని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తున్నామని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, పేదలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నామని రేవంత్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోనే రుణమాఫీ చేశామని... రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పామని, చేసి చూపించామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు ఏర్పడిన రెండో రోజు నుంచే హామీల అమలు మొదలైందని, తమది పేదల ప్రభుత్వం అని నిరూపించామని అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో నిద్రమొహం అధికారులు!

ప్రభుత్వ రికార్డుల మీద కూడా ఇంకా జగన్ ఫొటోనే

ఆ లేఖను వెనక్కి తీసుకోవాలి

- రాష్ట్రానికి వచ్చిన సీట్లను తిప్పిపంపడం దేనికి నిదర్శనం చంద్రబాబు గారూ?: జగన్
- చంద్రబాబుపై జగన్ ఫైర్
- కొత్త ఎంబీబీఎస్ సీట్లను వద్దంటూ చంద్రబాబు లేఖ రాశారన్న జగన్
- మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తున్నారంటూ ఆరోపణలు

అమరావతి: రాష్ట్రానికి ఎంబీబీఎస్ సీట్లు వస్తుంటే సంతోషించాల్సింది పోయి, వద్దంటూ చంద్రబాబు ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయడం దారుణమని వైసీపీ అధినేత జగన్ విమర్శించారు. పొరుగు రాష్ట్రాలు కొత్త మెడికల్ కాలేజీలు, ఎంబీబీఎస్ సీట్ల కోసం ప్రదక్షిణలు చేస్తుంటే... మన రాష్ట్రానికి వచ్చిన సీట్లను తిప్పి పంపడం ఏ తరహా పరిపాలనకు నిదర్శనం చంద్రబాబు గారూ? అంటూ సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించారు. నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం వెళితే ఈ సంవత్సరంలోనే పులివెందుల, మదనపల్లె, మార్కాపురం, పాడేరు, ఆదోని మెడికల్ కాలేజీల్లో మరో 750 సీట్లు అందుబాటులోకి వచ్చేవని జగన్ వెల్లడించారు. కానీ, ఇప్పుడు పాడేరు కాలేజీని 50 సీట్లకే పరిమితం చేయడం ఏంటి? పులివెందుల కాలేజీకి ఎన్ఎంసీ 50 సీట్లు కేటాయిస్తే, వద్దంటూ ప్రభుత్వం లేఖ రాయడం ఏంటి? వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేసే కుంభకోణాలకు ఆలోచన చేయడం ఏంటి? అని నిలదీశారు. అధికారంలోకి వస్తే మొత్తం సీట్లన్నీ ఫ్రీ అన్నారని, సీట్ల సంగతి దేవుడెరుగు... ఇప్పుడు ఏకంగా కాలేజీలనే అమ్మేస్తున్నారని జగన్ ఆరోపించారు. పార్లమెంటు నియోజకవర్గానికో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఉంటే, అది ఆ నియోజకవర్గంలో ఉన్న ఏరియా ఆసుపత్రులకు, సీహెచ్‌సీలకు, పీహెచ్‌సీలకు, విలేజ్ క్లినిక్స్‌కు మార్గదర్శిగా ఉంటుందని తెలిపారు. సూపర్ స్పెషాలిటీ సేవలు కూడా

వందేభారత్ రైలుపై రాళ్ల దాడి
కిటికీ అద్దాలు ధ్వంసం

విశాఖపట్నం వందే భారత్ ఎక్స్ ప్రెస్ ట్రయల్ రన్ జరుగుతుండగా కొందరు దుండగులు దానిపై రాళ్ల దాడి

విశాఖపట్నం: ఛత్తీస్ గఢ్ లోని మహాసముంద్ జిల్లాలో దుర్గ్ - విశాఖపట్నం వందే భారత్ ఎక్స్ ప్రెస్ ట్రయల్ రన్ జరుగుతుండగా కొందరు దుండగులు దానిపై రాళ్ల దాడి చేశారు. ఈ వందే భారత్ ట్రైన్ మరో రెండు రోజుల్లో అధికారికంగా ప్రారంభం కానుంది. శుక్రవారం రాత్రి ఈ వందే భారత్ ఎక్స్ ప్రెస్ ట్రయల్ రన్ జరుగుతుండగా ఈ దాడి జరిగింది. ఈ ఘటనలో మూడు బోగీల కిటికీ అద్దాలు ధ్వంసమయ్యాయి.ట్రయల్ రన్ జరుగుతుండగా దుర్గ్ -విశాఖపట్నం వందే భారత్ ఎక్స్ ప్రెస్ పై రాళ్లు రువ్విన ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితులను దేవేంద్ర చంద్రకర్, శివ కుమార్ బఘేల్, అర్జున్ యాదవ్, మిగతా..2లో

కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌పై సీఎం ఎంకే స్టాలిన్ సీరియస్..

RNI TELTEL12215
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathsuryudu.com

ప్రధాని మోదీ కుటుంబంలోకి

కొత్త సభ్యుడు 'దీప్ జ్యోతి'..

మన గ్రంథాలలో చెప్పారు.. లోక్ కల్యాణ్ మార్గ్ లోని ప్రధాన మంత్రి నివాస ప్రాంగణానికి కొత్త సభ్యుడు శుభప్రదంగా చేరుకున్నారు" అని ప్రధాని మోదీ ఎక్స్ లో రాసిన ఒక హిందీ పోస్ట్ లో తెలిపారు. ప్రధాని నివాస ప్రాంగణంలోని ఒక ఆవుకు పుట్టిన దూడ తమ ఇంటి కొత్త మెంబర్ అని ప్రధాని తెలిపారు. ఆ దూడ నుదుటిపై ప్రత్యేకమైన దీపం ఆకారపు గుర్తు ఉండడం విశేషం. అందువల్ల ఆ దూడకు ప్రధాని మోదీ 'దీప్ జ్యోతి' (%ణవవజూయిఎశీఅ%) అని నామకరణం చేశారు.'ప్రధాని నివాసంలో ప్రియమైన గోమాత కొత్త దూడకు జన్మనిచ్చింది. దాని నుదుటిపై దీపం చిహ్నం ఉంది. అందుకే దీనికి "దీప్ జ్యోతి' అని పేరు పెట్టాను' అని మోదీ తెలిపారు. ఈ వీడియోలో ప్రధాని మోదీ అప్పుడే పుట్టిన దూడపై ఆప్యాయత చూపడం, దానిని ముద్దు చేయడం, ఆడుకోవడం, దూడను పట్టుకుని తన తోటలో తిరగడం కనిపిస్తుంది. పూజ గదిలో కూడా ఆ దూడ సందడి చేయడం కనిపిస్తుంది. ప్రధాని మోదీ తన నివాసంలో దూడతో సమయం గడుపుతున్న ఫోటోలను కూడా పంచుకున్నారు.శనివారం హిందీ దివస్ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. 'హిందీ దివస్ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు' అని ఆయన ఎక్స్ పై హిందీ పోస్ట్ లో పేర్కొన్నారు. 1949లో రాజ్యాంగ సభ హిందీని అధికార భాషగా స్వీకరించినందుకు గుర్తుగా ఏటా సెప్టెంబర్ 14న హిందీ దివస్ జరుపుకుంటారు. జమ్మూకశ్మీర్ లోని దోడా ర్యాలీలో ప్రధాని మోదీ మాట్లాడుతూ జమ్ముకశ్మీర్ లో ఉగ్రవాదం చివరి దశకు చేరుకుందని అన్నారు.

ఈ రకమైన గుండాగిరి పదేళ్లలో ఎప్పుడూ లేదు

రేవంత్ ప్రభుత్వం కొనసాగుతుందని విమర్శించారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజలను మోసం చేసిందని దుయ్యబట్టారు. రెండు లక్షల రుణమాఫీ అని చెప్పి, రెండు లక్షల ఉద్యోగాలు అని చెప్పి అన్ని వర్గాలను మోసం చేశారన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా ఎమ్మెల్యేల ఇంటికి చేరి కాళ్లు పట్టుకొని మరి కండువాలు కప్పాడని అన్నారు.హైకోర్టు తీర్పు తర్వాత కాంగ్రెస్‌లో భయం మొదలైందన్నారు. ఫిరాయింపులపై స్పీకర్‌ను కలిసి సుప్రీంకోర్టు తీర్పులను సైతం ఉటంకిస్తూ ఫిర్యాదు చేశామని కేటీఆర్ గుర్తు చేశారు. దానం నాగేందర్, తెల్లం వెంకట్రావ్, కడియం శ్రీహరి మీద డిస్ క్వాలిఫై పిటిషన్ వేసింది కౌశిక్ రెడ్డినే చెప్పారు."పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టి చంపండి, చావు దప్పులు కొట్టండి అని మాట్లాడింది రేవంత్ రెడ్డి. హైకోర్టు తీర్పు వచ్చిన రోజు అరికెపూడి గాంధీని పిఎసీ చైర్మన్‌గా నియమిస్తూ ప్రకటన చేశారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ ఎలా చేస్తారు అని ప్రశ్నిస్తే.. పోలీసుల అండతో ఎమ్మెల్యే ఇంటిపై దాడికి దిగారు. ఈ రకమైన గుండాగిరి పదేళ్లలో ఎప్పుడూ లేదు. ఫ్యాక్షన్ సినిమాలు తలపించేలా వచ్చారు. రేపు జరగబోయేది జరిగితే, ఎవరు బాధ్యత వహిస్తారు..?" అని కేటీఆర్ ప్రశ్నించారు.పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఇప్పటికైనా ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గ్యారెంటీలు అమలు చేయాలని అడిగితే ఇలాంటి హైడ్రామాలు చేస్తున్నారని గతంలో చాలా ముఖ్యమంత్రులను చూశామన్నారు. పైశాచిక ఆనందం కోసం ఇదంతా రేవంత్ చేస్తున్నారని ఇవన్నీ తిరిగి రేవంత్‌కు తిరిగి చుట్టుకుంటాయని వ్యాఖ్యానించారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి హితవు పలికారు."దాడి జరిగినప్పుడు ఇక్కడ విధుల్లో విఫలం అయిన పోలీసులను సస్పెండ్ చేయాలని డిజిపీని డిమాండ్ చేస్తున్నాము. మా ఎమ్మెల్యేలను అరెస్ట్ చేసి, అర్ధరాత్రి వరకు తిప్పితే, తెలంగాణ ప్రజలు మొత్తం మా వెంట నిలిచారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే తెలంగాణ ప్రజల పౌరుషం చాటారు. నిన్న మమ్మల్ని హౌస్ అరెస్ట్ చేసి గాంధీకి రక్షణ కల్పించారు. గాంధీని హౌస్ అరెస్ట్ చేస్తే ఇలాంటి సంఘటనలు జరిగేవి కావు" అని చెప్పుకొచ్చారు.హైదరాబాద్‌లో పదేళ్లలో శాంతి భద్రతలు అద్భుతంగా నిర్వహించామని కేటీఆర్ చెప్పుకొచ్చారు. "హైదరాబాద్‌లో ఉన్న ప్రజలు అందరూ మా వారే. ప్రాంతీయతత్వం మీద దాడులు గతంలో లేవు, ఇప్పుడు ఉండవు. బీఆర్ఎస్ పార్టీకి హైదరాబాద్ ప్రజలు అండగా నిలిచారని, రేవంత్ కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే గాంధీ భాషపై కేటీఆర్ సీరియస్ అయ్యారు. బజారు భాషలో అసభ్యకరమైన రీతిలో మాట్లాడటమేంటని ప్రశ్నించారు. "కాంగ్రెస్‌లో ఎందుకు చేరావు? దిక్కుమాలిన పిఎసీ పదవి కోసం ఇలాంటి మాటలు మాట్లాడిన గాంధీకి సిగ్గు ఉండాలి. ఒక్కసారి నియోజకవర్గ ప్రజలను అడిగితే గాంధీ ఏ పార్టీలో ఉన్నాడో చెబుతారు" అంటూ కేటీఆర్ కామెంట్స్ చేశారు.

వైసీపీకి రాజినామా
టీడీపీ పార్టీ కండువాలు కప్పుకోలేదా..!!

మొదటి పేజి తరువాయి

వైసీపీ మీద పలు విమర్శలు సంధించారు.త్వరలోనే పార్టీలో చేరుతారని అందరూ భావించినా వారు ఇంత వరకూ టీడీపీ కండువా కప్పుకోలేదు.ఈ వ్యవహారంపై టీడీపీలో ఆసక్తికరమైన చర్చలు నడుస్తున్నాయి.రాజ్యసభ సభ్యులుగా ఉంటున్న బీదా మస్తాన్ రావు,మోపిదేవీ వెంకటరమణలు,ఎమ్మెల్సీగా ఉన్న పోతుల సునీత,బల్లి కళ్యాణ్ చక్రవర్తి, కర్రిపద్మశ్రీలు వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి,ఎమ్మెల్సీ పదవులకు రాజీనామాలు చేశారు. త్వరలోనే టీడీపీలో చేరతారని ప్రచారం కూడా సాగింది.రాజీనామా చేసి రెండువారాలు గడుస్తున్నా తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకోలేదు.దీనికి అనేక కారణాలున్నాయని టీడీపీలో చర్చ నడుస్తోంది.గతంలో టీడీపీలో ఉన్న బీదామస్తాన్ రావు వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పార్టీలో చేరి రాజ్యసభ దక్కించుకున్నారు. ఆయన తిరిగి స్వంత గూటికి వెళ్లేందుకు క్యాడర్ కు ఎలాంటి ఇబ్బందులు లేవ్ కానీ పోతుల సునీత విషయంలో మాత్రం స్థానిక నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారట.పోతుల సునీతను పార్టీలో చేర్చుకోవద్దంటూ క్యాడర్ పెద్దయెత్తున అధిష్టానానికి పిర్యాదులు చేస్తున్నారని పార్టీ నేతలు చెబుతున్నారు. పోతుల సునీత, భర్త పోతుల సురేష్ పరిటాల రవి అనుచరులు కావడంతో గతంలో వారికి టీడీపీ అధిక ప్రాధాన్యత ఇచ్చింది. కానీ వైసీపీలోకి వెళ్లి చంద్రబాబునేటార్గెట్ గా ఆమె పలు విమర్శలు చేసింది.దీంతో ఆమె చేరికకు ముఖ్యనేతలే బ్రేక్ వేస్తున్నారనే టాక్ వినిపిస్తోంది.మోపిదేవీ వెంకటరమణ విషయంలో కూడా స్థానిక నేతలతో పాటు.. క్యాడర్ వ్యతిరేకిస్తోందని తెలుస్తోంది..రేపల్లెలో మంత్రి అనగాని సత్య ప్రసాద్ వర్గం ఆయన చేరికను అడ్డుకుంటోందంట. మోపిదేవి పార్టీలో చేరి.. ఎమ్మెల్సీ దక్కించుకుంటే.. టీడీపీలో గ్రూప్ రాజకీయాలు పెరిగే అవకాశముందని అధిష్టానం దృష్టికి కొందరు నేతలు తీసుకెళ్లారట..దీంతో వారి చేరికపై పార్టీ పునరాలోచనలో పడిందని తెలుస్తోంది.

ఆంధ్రప్రదేశ్‌లో నిద్రమొహం అధికారులు!

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో నిద్రమొహం అధికారులు ఎక్కువైపోయారు. జగన్ ఐదేళ్ల పాలనలో నిద్రపోతూ టైమ్‌పాస్ చేసిన చాలామంది అధికారగణం చంద్రబాబు ప్రభుత్వంలో కూడా అదే నిద్రని కంటిన్యూ చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి తమ నిద్రని డిస్టర్బ్ చేసిందని హర్టవుతున్న అధికారులు కూడా ఆంధ్రప్రదేశ్‌లో దండిగా వున్నారు. అందుకే ఏపీలో అనేక ప్రభుత్వ శాఖల అధికారులు ఇంకా జగనే సీఎంగా వున్నారన్న కలలు కంటూ హాయిగా నిద్రపోతున్నారు.అందువల్లనేనేమో ప్రభుత్వ శాఖలకు చెందిన చాలా వెబ్‌సైట్స్.లో హోమ్ పేజీలో ముఖ్యమంత్రి ఫొటో అయితే మారింది. అయితే లోపలి పేజీల్లో మాత్రం ఇప్పటికీ జగన్ ప్రభుత్వానికి సంబంధించిన అంశాలు, జగన్ ప్రభుత్వం పథకాలకు సంబంధించిన వివరాలే వుంటున్నాయి. అంటే, మొక్కుబడిగా హోమ్ పేజీలో వివరాలు మార్చారు. లోపల ఎవరు చూస్తార్లే అనుకున్నారే ఏంటోగానీ, జగన్ ప్రభుత్వం తాలూకు పీడకలలే ఆయా పేజీల్లో కనిపిస్తున్నాయి. అలాగే ప్రజలకు జారీ చేసే కీలకమైన ప్రభుత్వ రికార్డుల మీద కూడా ఇంకా జగన్ ఫొటోనే దర్శనమిస్తోంది. ప్రభుత్వ రికార్డులతోపాటు ధ్రువీకరణ పత్రాలు, భూమి డాక్యుమెంట్లు, సర్టిఫికెట్ల మీద జగన్ ఫొటో ఇప్పటికీ దర్శనమిస్తోంది. మరి ప్రభుత్వ అధికారులు ఎప్పుడు నిద్ర లేస్తారో... చంద్రబాబుని ముఖ్యమంత్రిగా ఎప్పుడు గుర్తిస్తారో!.

వందేభారత్ రైలుపై రాళ్ల దాడి

కిటికీ అద్దాలు ధ్వంసం

మొదటి పేజి తరువాయి

జితు తాండి, లేఖ్రాజ్ సోన్వానీగా గుర్తించారు. వీరంతా బాగ్ బప్రో నివాసితులు. ఈ రైలును సెప్టెంబర్ 16న దుర్గ్ నుంచి రెగ్యులర్ రన్ కు జెండా ఊపి ప్రారంభించనున్నారు.రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (మహాసముంద్) ఇన్స్పెక్టర్ ప్రవీణ్ సింగ్ ధాకడ్ తెలిపిన వివరాల ప్రకారం, ఈ వందేభారత్ రైలు విశాఖపట్నం నుంచి దుర్గ్ కు తిరుగు ప్రయాణంలో బాగ్బప్రో రైల్వే స్టేషన్ మీదుగా వెళ్తుండగా ఈ దాడి జరిగింది. నలుగురు ఆర్పీఎఫ్ సిబ్బందికి చెందిన ట్రైన్ ఎస్కార్టింగ్ బృందం ఈ ఘటనపై హెచ్చరికలు పంపింది. రాళ్లదాడి ఘటన నేపథ్యంలో భద్రతా సిబ్బంది బృందాన్ని ఘటనా స్థలానికి పంపించారు. అదృష్టవశాత్తు ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదు.నిందితులపై రైల్వే చట్టం 1989లోని వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశామని, సెక్షన్ 153 (ఉద్దేశపూర్వక చర్య లేదా తప్పిదం ద్వారా రైల్వేలో ప్రయాణించే వ్యక్తి భద్రతకు భంగం కలిగిస్తే ఐదేళ్ల వరకు జైలు శిక్ష పడుతుంది) అధికారులు తెలిపారు. అరెస్టయిన నిందితుడి దగ్గరి బంధువు బఘేల్ బాగ్ బప్రోలో కాంగ్రెస్ కార్పొరేటర్ గా పనిచేస్తున్నారు. గతంలో కూడా వందేభారత్ రైళ్లపై రాళ్ల దాడులు జరిగాయి. ఆగస్టులో అహ్మదాబాద్-జోధ్ పూర్ వందే భారత్ ఎక్స్ ప్రెస్ రాజస్థాన్ లోని పాలి జిల్లాలో రైల్వే ట్రాక్ పై ఉంచిన సిమెంట్ స్లాబ్ ను ఢీకొట్టింది. జూన్ లో ఫగ్వారా- గోరయా రైలు మధ్య న్యూఢిల్లీ వెళ్తున్న వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలుపై రాళ్లు రువ్వారు. కాగా, ఈ నెల ప్రారంభంలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వందే భారత్ స్లీపర్ కోచ్ ప్రోటోటైప్ వెర్షన్ ను బీఈఎంఎల్ ఫెసిలిటీలో ఆవిష్కరించారు. తదుపరి పరీక్షల కోసం ట్రాక్ పైకి తీసుకురావడానికి ముందు కోచ్ కు మరో పది రోజుల పాటు కఠినమైన ట్రయల్స్, పరీక్షలు నిర్వహించనున్నారు.

'హైడ్రా'కు చట్టబద్ధత.. వచ్చే నెలలోనే ఆర్డినెన్స్

మొదటి పేజి తరువాయి

గ్రేహౌండ్స్,టాస్క్‌ఫోర్స్ విభాగాలలో స్వతంత్రంగా హైడ్రా కూడా కార్యకలాపాలను కొనసాగిస్తుందన్నారు.జీవో 99 ద్వారా జులై 19న హైడ్రా ఏర్పాటైన విషయాన్ని కమిషనర్ రంగనాథ్ గుర్తు చేశారు. హైడ్రా చట్టబద్ధమైన సంస్థే అని ఆయన స్పష్టం చేశారు. హైడ్రాకు ఉన్న అధికారాలను సవాలు చేస్తూ లక్ష్మి అనే మహిళ వేసిన పిటిషన్‌పై న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ సారథ్యంలోని తెలంగాణ హైకోర్టు బెంచ్ శుక్రవారం విచారణ చేపట్టింది. హైడ్రా తీరుపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. నోటీసులు ఇవ్వకుండా నిర్మాణాలను ఎలా కూల్చేస్తారని ప్రశ్నించింది.జీవో 99పై వివరణ ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. నోటీసు ఇవ్వకుండానే అమీన్‌పూర్‌లో ఈ నెల 3న షెడ్లు కూల్చిన విషయాన్ని కోర్టు గుర్తుచేసింది. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఉన్నా ఎలా కూలుస్తారని హైడ్రాను హైకోర్టు నిలదీసింది. ఈనేపథ్యంలో ఇవాళ మీడియా సమావేశంలో హైడ్రా చట్టబద్ధతపై కమిషనర్ రంగనాథ్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి.

"సీఎంగా కాదు.. ఒక అక్కగా వచ్చాను"

మొదటి పేజి తరువాయి

మీ 'దీదీ' (సోదరి)గా మిమ్మల్ని కలిసేందుకు వచ్చానని చెప్పారు. మీ డిమాండ్లను అధ్యయనం చేసి ఎవరైనా దోషులుగా తేలితే చర్యలు తీసుకుంటానని హామీ ఇస్తున్నానని, నిరసన తెలుపుతున్న డాక్టర్లు తిరిగి విధుల్లో చేరాలని ఆమె కోరారు.సంక్షోభాన్ని పరిష్కరించడానికి ఇదే తన చివరి ప్రయత్నం అని మమతా బెనర్జీ అన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల పేషెంట్ వెల్ఫేర్ కమిటీలను తక్షణమే రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. వైద్యుల కష్టాన్ని తాను అర్థం చేసుకున్నానని బెనర్జీ అన్నారు. తాను విద్యార్థి ఉద్యమానికి నాయకత్వం వహించి ముందుకు వచ్చానని, తన జీవితంలో తాను కూడా చాలా ఇబ్బందులు పడ్డానని, మీ పోరాటాన్ని అర్థం చేసుకున్నానని ఆమె అన్నారు.వైద్యుల డిమాండ్లను వింటానని హామీ ఇచ్చారు. తాను ఒంటరిగా ప్రభుత్వాన్ని నడపడం లేదని, ఉన్నతాధికారులతో మీ డిమాండ్లను అధ్యయనం చేసి తప్పకుండా పరిష్కారం కనుగొంటానని చెప్పారు. ఎవరు దోషులుగా తేలినా కచ్చితంగా శిక్ష పడుతుందన్నారు. నేను మీ నుండి కొంత సమయం అడుగుతున్నాను. మీపై (నిరసన తెలుపుతున్న వైద్యులపై) రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోదని మమతా బెనర్జీ అన్నారు.ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన ప్రసంగాన్ని ముగించి అక్కడి నుంచి వెళ్లిపోయిన తర్వాత ఆందోళన చేస్తున్న వైద్యులు చర్చలు జరిగే వరకు తమ డిమాండ్లపై రాజీపడే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. కోల్ కతాలోని సాల్ట్ లేక్ ప్రాంతంలోని స్వాస్థ్య భవన్ ఎదుట జూనియర్ డాక్టర్లు వరుసగా నాలుగు రోజులుగా ఆందోళన చేస్తున్నారు. ఆర్జీ కర్ ఆస్పత్రిలో అత్యాచారం, హత్యకు గురైన 31 ఏళ్ల ట్రైనీ డాక్టర్ కు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఆగస్టు 9న సెమినార్ గదిలో ఆమె మృతదేహం లభ్యమైంది. ఈ నిరసనలు రాష్ట్రంలోని ప్రజారోగ్య మౌలిక సదుపాయాలను ప్రభావితం చేశాయి. చికిత్స అందక 29 మంది చనిపోయారని ప్రభుత్వం పేర్కొంది. వీలైనంత త్వరగా విధుల్లో చేరాలని జూనియర్ డాక్టర్లను బెంగాల్ సీఎం పదేపదే అభ్యర్థించారు మరియు ఈ అంశంపై సుప్రీంకోర్టు ఆదేశాలను నోట్ చేసుకోవాలని రాష్ట్ర ఆరోగ్య కార్యదర్శి ఎన్ఎస్ నిగమ్ ను ఆదేశించారు.

ఆ లేఖను వెనక్కి తీసుకోవాలి

మొదటి పేజి తరువాయి

పేదలకు ఉచితంగా ఆ జిల్లాస్థాయిలో, అక్కడే లభిస్తాయని... అలాంటి కాలేజీలను ప్రైవేటు పరం చేస్తే ముందుగా నష్టపోయేది పేద విద్యార్థులే కాదు, అక్కడి ప్రజలకు కూడా అని జగన్ స్పష్టం చేశారు. చంద్రబాబు ఇకనైనా కళ్లు తెరవాలని, తక్షణమే ఎన్ఎంసీకి రాసిన లేఖను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ఆలోచనను విరమించుకోవాలని సూచించారు. "మెడికల్ కాలేజీల్లో మిగిలిన పనులను పూర్తి చేసి... పేద పిల్లలకు వైద్య విద్యను, పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురండి... మీకు చేతనైనంత ఖర్చు చేస్తూ వెళ్లండి... మీకు చేతకాకపోతే మేం మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాతైనా పూర్తి చేస్తాం. అంతేకానీ, ఇలా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ మాటున కుంభకోణాలు చేయడం మానుకో చంద్రబాబూ! లేకపోతే ప్రజల ఆగ్రహానికి గురి కావాల్సి ఉంటుంది" అని జగన్ తన ట్వీట్ లో పేర్కొన్నారు.

అందమైన జమ్మూకశ్మీర్‌ను దారుణంగా దెబ్బతీశాయి

జమ్మూ: జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం చివరి శ్వాస పీల్చుకుంటోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ప్రకృతి సౌందర్యానికి మారుపేరైన జమ్మూకశ్మీర్‌ను ఇక్కడి వారసత్వ రాజకీయాలు దారుణంగా దెబ్బతీశాయని, పెనుశాపంగా మారి ప్రజల భవిష్యత్తును నాశనం చేశాయని మండిపడ్డారు. వారసత్వ రాజకీయ పార్టీలు సొంత బిడ్డల సంక్షేమమే తప్ప ప్రజల బాగోగులు ఏనాడూ పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. నూతన నాయకత్వాన్ని పైకి ఎదగనివ్వలేదని ఆరోపించారు. వారసత్వ రాజకీయాలకు పోటీగా నూతన నాయకత్వాన్ని ప్రవేశపెడుతున్నామని వెల్లడించారు. 2014లో తాము కేంద్రంలో అధికారంలోకి రాగానే ఇక్కడ నాయకత్వ నిర్మాణంపై దృష్టి పెట్టామన్నారు. శనివారం జమ్మూ ప్రాంతంలోని దోడా జిల్లాలో భారీ ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను అద్భుతమైన మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. నేషనల్ కాన్ఫరెన్స్, పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ, కాంగ్రెస్ లాంటి పార్టీలు మళ్లీ అధికారంలోకి వస్తే అధోగతేనని తేల్చిచెప్పారు. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తామని మరోసారి హామీ ఇచ్చారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి జమ్మూకశ్మీర్ విదేశీ శక్తులకు టార్గెట్‌గా మారిందన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలు ఈ ప్రాంత భవిష్యత్తును నిర్దేశించబోతున్నాయని స్పష్టంచేశారు. గత నాలుగు దశాబ్దాల్లో దోడా జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మొట్టమొదటి ప్రధాని నరేంద్ర మోదీ కావడం విశేషం. సభలో ఆయన ఇంకా ఏం మాట్లాడారంటే...

యువ నాయకత్వానికి పెద్దపీట వేశాం

"ఉగ్రవాద భూతం వల్ల జమ్మూకశ్మీర్ యు వత తీవ్రంగా నష్టపోయారు. ఇక్క డ అధికారం వెలగబెట్టిన పార్టీలు ప్రజలను తప్పు దోవ పట్టిస్తూ కుటుంబ స్వామ్యాన్ని పెంచి పోషించాయి. యు వతను రాజకీయాల్లో ప్రోత్సహించలే దు. 2000 సంవత్సరం నుంచి పంచా యతీ ఎన్నికలు నిర్వహించలేదు. 2014 తర్వాత బ్లాక్ డెవలప్‌మెంట్ కౌన్సిల్, జిల్లా డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఎన్నికలు జరగలేదు. మేము అధికారంలోకి వ చ్చాక ఆయా ఎన్నికలు నిర్వహించాం. యువ నాయకత్వానికి పెద్దపీట వేశాం.

వెండితెరపై మళ్లీ జమ్మూకశ్మీర్ అందాలు

ఉగ్రవాద బాధితురాలు షగున్ పరిహార్‌కు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ టిక్కెట్ కేటాయించాం. ఉగ్రవాదాన్ని పూర్తిగా పెకిలించాలన్న మా అంకితభావానికి ఇదొక ఉదాహరణ. 2018 నవంబర్‌లో షగున్ తండ్రిని, బంధువును ఉగ్రవాదులు కాల్చిచంపారు. జమ్మూకశ్మీర్‌ను ఉగ్రవాద రహితంగా, పర్యాటకుల స్వర్గధామంగా మార్చాలన్నదే మా లక్ష్యం. అంతర్జాతీయ సినిమా షూటింగ్‌లు ఇక్కడ జరిగే పరిస్థితి రావాలి. వెండితెరపై జమ్మూకశ్మీర్ అందాలు మళ్లీ కనిపించేలా చర్యలు తీసుకుంటున్నాం.

ఆర్టికల్ 370ను మళ్లీ తీసుకొస్తారట!

కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ ఎన్నికల మేనిఫెస్టో, బీజేపీ హామీల మధ్య తేడాలను ప్రజలు గమనించాలి. ఆర్టికల్ 370ను మళ్లీ తీసుకొస్తామని ఆ మూడు పార్టీలు చెబుతున్నాయి. అంటే ప్రజల హక్కులను మళ్లీ దోచుకుంటారట! రిజర్వేషన్లు, ఓటు హక్కును రద్దు చేస్తారట! ఆర్టికల్ 370తోపాటు ఆర్టికల్ 35ఏ పునరుద్ధరిస్తే ఆడబిడ్డలను తీరని అన్యాయం జరుగుతుంది. మూడు పార్టీల మేనిఫెస్టో అమల్లోకి వస్తే పాఠశాలలు మళ్లీ అగ్నికి ఆహూతవుతాయి.

బీజేపీ నేతలను అరెస్టు చేయడమే కాంగ్రెస్ ఎజెండానా?

కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం నిజాయతీ లేదు. అధికారంలోకి రావడానికి అవినీతి, వారసత్వ రాజకీయాలు, ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడడం ఆ పార్టీకి అలవాటే. అమెరికాలో భారతీయ జర్నలిస్టుపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేశారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడుల గురించి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నోరువిప్పుతారా? అని శామ్ పిట్రోడాను ప్రశ్నించినందుకు గదిలో బంధించి దారుణంగా కొట్టారు. ఇలా చేయడం మన దేశ గౌరవాన్ని పెంచుతుందా? కాంగ్రెస్ రాజకుటుంబం అత్యంత అవినీతిమయమైన కుటుంబం. వారసత్వ రాజకీయాలు చేస్తున్న ఆ కుటుంబం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమికి మరో 20 సీట్లు వచ్చి ఉంటే బీజేపీ నేతలను జైలుకు పంపించేవాళ్లమని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. అంటే వారి ఎజెండా అదేనా? మమ్మల్ని జైల్లో పెట్టడానికే కాంగ్రెస్‌కు అధికారం కావాలా? ప్రజల సంక్షేమం, అభివృద్ధికి అక్కర్లేదా?" అని ప్రశ్నించారు.

పదేళ్లు అధికారంలో ఉంటాం: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటి పేజి తరువాయి

'ప్రాఫెట్ ఫర్ ద వరల్డ్ (ప్రపంచానికి ప్రవక్త)'పుస్తకాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడారు. కొందరు రాజకీయ లబ్ధి కోసం నిరంతరం విషం చిమ్ముతుంటారని.. ప్రజల పక్షాన మాట్లాడేవారి కంటే విషం చిమ్మేవారు ఎక్కువైపోయారని వ్యాఖ్యానించారు. అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండి దేశాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

మజ్లిస్ కలసి రావడం ఆనందంగా ఉంది

ప్రభుత్వాన్ని నడిపించడంలో కొన్ని తప్పిదాలు జరగవచ్చని, వాటిని ఎత్తి చూపేందుకు బలమైన ప్రతిపక్షం అవసరమని సీఎం రేవంత్ పేర్కొన్నారు. రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం కావాలని, తర్వాత అభివృద్ధి, సంక్షేమంలో అంతా కలిసి రావాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీ రాజకీయంగా విభేదించినా.. తర్వాత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కలసి రావడం ఆనందంగా ఉందని చెప్పారు. మూసీ నది అభివృద్ధి, సుందరీకరణ పనుల్లో కొందరు పేదలు నివాసాలు కోల్పోయే అవకాశం ఉందని, వారికి ప్రభుత్వపరంగా డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని రేవంత్ ప్రకటించారు. అన్ని మతాలు చెప్పింది ఒక్కటేనని, అందరం కలసిమెలసి శాంతియుతంగా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకోవాలని రేవంత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మజ్లిస్ అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, టెమ్రిస్ వైస్‌చైర్మన్ ఫహీమ్ ఖుర్తే, ఇస్లామిక్ స్కాలర్స్ పాల్గొన్నారు.

నేను మాట్లాడే వరకు సైలెంట్ గా ఉండండి



: అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ బ్రిటీష్ రిపోర్టర్‌పై విరుచుకుపడ్డారు. వైట్‌హౌస్‌లో బైడెన్, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ కీలక సమావేశం నిర్వహించారు. ఈనేపథ్యంలో రష్యా- ఉక్రెయిన్‌కు యుద్ధంలో కీవ్ సుదూర క్షిపణులు వాడటంతో పాశ్చాత్య దేశాలకు మాస్కో నుంచి ఏర్పడే ముప్పు గురించి రిపోర్టర్ బైడెన్ ను ప్రశ్నించారు. " నేను మాట్లాడే వరకు మీరు సైలంట్ గా ఉండండి. నేను మీకు చెప్పేది అదే.?" అని ఫైర్ అయ్యారు. కాగా.. జర్నలిస్ట్ వినకుండా మళ్లీ అదే ప్రశ్న అడిగేసరికి.. బైడెన్ అసహనం వ్యక్తం చేశారు. "మీరు నిశ్శబ్దంగా ఉండాలి. నేను ఇక్కడ ఒక ప్రకటన చేయబోతున్నాను. మీరు మధ్యలో కలగజేసుకోకండి?" అని రిపోర్టర్ ని మందలించారు.

సుదూర క్షిపణులపై బైడెన్ ఏమన్నారంటే?

దీంతో సమావేశం ముగిసిన తర్వాత రిపోర్టర్ బైడెన్‌ను రష్యా యుద్ధం గురించి అడగగా ఆయన స్పందించారు. "వ్లాదిమిర్ పుతిన్ గురించి నేను పెద్దగా ఆలోచించను" అని చెప్పారు. ఉక్రెయిన్‌తో యుద్ధంలో పుతిన్ గెలిచే అవకాశం లేదని అన్నారు. రష్యాకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఉక్రెయిన్‌కు సహాయం చేసేందుకు అమెరికా కట్టుబడి ఉందన్నారు. అయితే ఉక్

RNI: TELTEL12215
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

సంపాదకీయం

ఈ బద్ధకం వదిలేద్దాం!

(విశ్లేషణ)

ఆరోగ్యమే మహాభాగ్యమంటాం. ఆరోగ్యంగా ఉండేందుకు కనీసపాటి శ్రమైనా చేస్తున్నామా? శారీరక శ్రమ, క్రమం తప్పని కదలికల వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని తెలిసినా, భారతీయులు బద్ధకపు జీవనశైలినే అనుసరిస్తున్నారట. క్రియాశీలక జీవనవిధానానికి సంబంధించి ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) కొన్ని మార్గదర్శకాలు పేర్కొంది. కానీ, మన దేశం నుంచి 20 కోట్ల మంది (15.5 కోట్ల మంది వయోజనులు, 4.5 కోట్ల మంది కౌమార వయస్కులు) వాటిని పాటించడంలో విఫలమవుతున్నారు. డాల్‌బెర్గ్ వారి 'స్టేట్ ఆఫ్ స్పోర్ట్స్ అండ్ ఫిజికల్ యాక్టివిటీ' (సాపా) నివేదిక తాజాగా ఈ సంగతి వెల్లడించింది. ఈ నివేదిక ఆందోళన కలిగించడమే కాక, ఆటలు, వ్యాయామం విషయంలో భారతీయులు శ్రద్ధ పెట్టాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోంది. నిజానికి, ఇలాంటి జాతీయ స్థాయి సర్వే జరగడం ఇదే తొలిసారి. మేధావుల బృందమైన 'డాల్ బెర్గ్ అడ్వైజర్స్', స్వచ్ఛంద సంస్థ 'స్పోర్ట్స్ అండ్ సొసైటీ యాక్సలరేటర్' సంయుక్తంగా జరిపిన ఈ అధ్యయనం అనేక ఆందోళనకరమైన ధోరణులను వెల్లడించింది. మన దేశంలో వయోజనుల్లోని కాస్తంత పెద్దవారిలో 48 శాతం మంది ఆటల లాంటి శారీరక శ్రమ చేసేందుకు తమ వయసు మీద పడింది అనేస్తున్నారట. ఇంకా చిత్రం ఆటలు ఆడపిల్లలకు సురక్షితం కాదన్న అభిప్రాయంలో 45 శాతం మంది ఉన్నారట. అలాగే, శారీరక శ్రమ చేయడం ఋతుస్రావ మహిళలకు నష్టదాయకమనీ, ఒంటికి దెబ్బలు తగిలితే వివాహ అవకాశాలు దెబ్బ తింటాయనీ, భౌతిక శ్రమ వల్ల పెళ్ళయిన అమ్మాయిలకు గర్భస్రావం అవుతుందనీ... ఇలా రకరకాల దురభిప్రాయాలు నెలకొన్నాయి. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాల్లో... అలాగే పురుషులతో పోలిస్తే మహిళల్లో శారీరక శ్రమ బాగా తక్కువవడం గమనార్హం. దీనికి కారణాలు లేకపోలేదు. శారీరక శ్రమ చేసేందుకు అనుకూలంగా ఉద్యానాలు, మైదానాల లాంటి బహిరంగ ప్రదేశాలు పట్టణాల్లో కరవై పోయాయి. అందువల్ల గ్రామాలతో పోల్చి చూసినప్పుడు పట్టణాల్లో శారీరక శ్రమ రాహిత్యం రెట్టింపు ఉంటోంది. నగర జనాభా మరీ అతి సున్నితంగా తయారైంది. ఇక, మన భారతీయ మహిళల్లో... నూటికి 75 మందికి రకరకాల ఇంటిపనుల్లోనే సమయమంతా గడిచిపోతుంది. ఫలితంగా వారికి వ్యాయామం చేసేందుకు తీరిక దొరకని పరిస్థితి. ఈ కారణాలన్నీ కలిసి కొంప ముంచుతున్నాయి. జీవనశైలి వ్యాధులకు దారి తీస్తున్నాయి. చాలామంది రోజూ నడుస్తున్నామంటారు. నడక వల్ల ప్రయోజనాలు ఉన్నాయి కానీ, ఆరోగ్యవంతమైన శరీరానికి అదొక్కటే సరిపోదని నిపుణుల ఉవాచ. తాజా సర్వే ఒక్కటే కాదు... ప్రతిష్ఠాత్మక 'లాన్సెట్' పత్రికలో ఇటీవలే ప్రచురితమైన మరో అధ్యయనం సైతం భారతీయ వయోజనుల్లో నూటికి 50 మంది శారీరకంగా తగినంత శ్రమ చేయట్లేదని పేర్కొంది. అంతంత మాత్రపు శారీరక శ్రమతోనే వయోజనులు సరిపెట్టుకొంటున్న ధోరణి ఉన్నతాదాయాలుండే ఆసియా పసిఫిక్ ప్రాంతంలో ప్రధానంగా కనిపిస్తోంది. ఆ తరువాత రెండోస్థానంలో దక్షిణాసియా ప్రాంతం నిలిచింది. ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) సహా పలువురు అంతర్జాతీయ శాస్త్రవేత్తల బృందం చెబుతున్న మాట. ఆందోళనకరమైన అంశం ఏమిటంటే... మన దేశంలోని వయోజనుల (కనీసం 18 ఏళ్ళు, ఆపైన ఉన్నవారి)లో పెద్దగా శారీరక శ్రమ చేయని సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. 2000 నాటికి అలాంటివారు 22 శాతం పైచిలుకు ఉంటే, 2010 నాటికి వారు 34 శాతం దాకా పెరిగారు. 2022 నాటికి 50 శాతం దాకా చేరారు. ఇలాగే కొనసాగితే... 2030 నాటికల్లా ఇలాంటివాళ్ళు ఏకంగా 60 శాతానికి చేరతారని అంచనా. ఇది శారీరక, మానసిక ఆరోగ్యపరంగానే కాదు... సామాజికంగానూ ప్రమాదఘంటికే! రోజూ బద్ధకంగా, శారీరక శ్రమ లేకుండా గడిపేస్తుంటే... మధుమేహం, గుండెజబ్బు వచ్చే ముప్పుంది. నిజానికి, ఎంతసేపూ కదలకుండా కూర్చొనే జీవనశైలి, శారీరక శ్రమ అంతకంతకూ తగ్గిపోవడం వల్ల ప్రపంచమంతటా ఈ జబ్బుల బారినపడుతున్నవారు పెరుగుతున్నారు. ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలపై భారం పడుతోందని డబ్ల్యూహెచ్ఓ మాట. అంతేకాదు... ఈ బద్ధకపు జీవన విధానం వల్ల మన దేశంలో దాదాపు 25.4 కోట్లమందికి పైగా స్థూలకాయంతో, 18.5 కోట్ల మంది దాకా 'చెడు కొలెస్ట్రాల్'తో బాధపడుతున్నట్టు వెల్లడైంది. ఆరోగ్యానికే కాదు... దేశ ఆర్థిక బలిమికీ శారీరకంగా చురుకుదనం అత్యంత కీలకం. మన దేశ జనాభా మొత్తం శ్రమకు నడుంబిగిస్తే, 2047 నాటికి దేశ స్థూల జాతీయోత్పత్తి రూ. 15 ట్రిలియన్లు దాటిపోతుందని అంచనా. స్థూలకాయం, లాంటి జబ్బులు తగ్గడమే కాదు, వాటి కోసం ఖర్చు చేస్తున్న రూ. 30 ట్రిలియన్లు ఆదా అవుతాయి. లెక్కతీస్తే, ప్రపంచ జనాభాలో మూడింట ఒక వంతు మంది తగిన శారీరక శ్రమ చేయక చెరుపు చేస్తున్నారు, చేసుకుంటున్నారు. ఇక, డబ్ల్యూహెచ్ఓ ప్రమాణాల్ని బట్టి చూసినా శారీరక శ్రమరాహిత్యం అత్యధికంగా ఉన్న 195 దేశాల్లో భారత్ 12వ స్థానంలో నిలిచిందని 'లాన్సెట్' అధ్యయనం. రోజువారీ వ్యాయామంతో సమయం వృథా అనీ, ర్యాంకుల చదువులతోనే జీవితంలో పైకి వస్తామనీ, ఆటలు అందుకు ఆటంకమనీ భావించే తల్లితండ్రుల ఆలోచనా ధోరణి ఇకనైనా మారాల్సి ఉంది. మనమైనా, మన దేశమైనా పైకి రావాలంటే... మనుషుల శారీరక, మానసిక ఆరోగ్యమే కీలకం. ప్రభుత్వాలు అది గుర్తించి ఆటలతో మేళవించిన విద్యా ప్రణాళికను తప్పనిసరి చేయాలి. పౌరుల కోసం వ్యాయామ కేంద్రాల వసతులూ పెంచాలి. ఎందుకంటే, జీవన సౌంద ర్యమే కాదు... జగమంతటినీ లక్ష్మీనివాసంగా మార్చే మహత్తూ శ్రమశక్తిదే మరి!

ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

సిద్ధిపేట రూరల్ – ప్రభాత సూర్యుడు: వినాయక చవితి మొదలుకొని నిర్వహిస్తున్న గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పూల్లూరు గ్రామంలో గణపతులు మండపాల్లో ఘనంగా పూజలు అందుకుంటున్నారు. సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పూల్లూరు గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ వారికి విగ్రహ దాత నర్సింలు –లక్ష్మి దంపతులు గణపయ్యకు మంగళహారతులు,పూలు కొబ్బరికాయలు,నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులచే గణపతికి పూజలు నిర్వహించారు. .ఫ్రెండ్స్ యూత్ వినాయక మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అన్నదానానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి గణపతిని దర్శించుకుని మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రిగా: మహిళకు ఛాన్స్ – ముళ్ల కిరీటధారణకు సిద్ధం..?!

ఢిల్లీ : ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంచలన ప్రకటన చేశారు. ఇంకో రెండు రోజుల్లో తన పదవికి రాజీనామా చేయబోతోన్నట్లు వెల్లడించారు. ప్రజలు మళ్లీ కొత్తగా ఓటు ద్వారా తీర్పు ఇచ్చేంత వరకూ తాను ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోబోననీ తేల్చి చెప్పారు. ప్రజలు ఎలాంటి తీర్పును ఇచ్చినా దానికి కట్టుబడి ఉంటానని, శిరసా వహిస్తానని అన్నారు.

ఎన్నికల తరువాతే..

ప్రస్తుతం ఆయన ఢిల్లీలో పార్టీ కేంద్ర కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఆయన ఈ ప్రకటన చేశారు. ఢిల్లీ అసెంబ్లీకి కొత్తగా ఎన్నికలను నిర్వహించిన తరువాతే తాను ముఖ్యమంత్రిగా ఆ సీటులో కూర్చుంటానంటూ అరవింద్ కేజ్రీవాల్ ప్రతిజ్ఞ చేశారు.

నిర్దోషిగా నిరూపించుకుంటూ..

తాజాగా ఆయన పార్టీ నాయకులతో సమావేశం అయ్యారు. కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వంపై ఘాటు విమర్శలు సంధించారు. మద్యం పాలసీ కుంభకోణం, మనీలాండరింగ్ వంటి లేనిపోని ఆరోపణలు చేశారని, వాటిల్లో ఏ ఒక్కటి కూడా నిరూపితం కాలేదని అన్నారు.

రెండు రోజుల్లో..

బీజేపీ నాయకులు చేసినవన్నీ కూడా ఆరోపణలే అనే విషయాన్ని ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటానని కేజ్రీవాల్ అన్నారు. అందుకే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయబోతోన్నానని, వచ్చే ఏడాది ఫిబ్రవరిలో అసెంబ్లీ ఎన్నికలకు వెళ్తామని స్పష్టం చేశారు. తాను నిజాయితీపరుడినని ప్రజలు భావిస్తే ఓటు వేస్తారని, అప్పుడే ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చుంటానని అన్నారు. కొత్త ముఖ్యమంత్రి ఎవరనేది రెండు మూడు రోజుల్లో నిర్ణయిస్తామని పేర్కొన్నారు.

కొత్త సీఎం ఎవరు?

తాజా పరిణామాలతో ఇక అరవింద్ కేజ్రీవాల్ వారసుడు ఎవరనేది చర్చనీయాంశమౌతోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ముళ్ల కిరీటంలా తయారైన ముఖ్యమంత్రి పదవిలో ఎవరు కూర్చుంటారనేది ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ పదవి కోసం ఆమ్ ఆద్మీ పార్టీ నలుగురు పేర్లను పరిశీలనలోకి తీసుకుంది.

మహిళకు ఛాన్స్?

కేజ్రీవాల్ వారసురాలిగా ఢిల్లీ గద్దెను ఎక్కబోయే ఎక్కువ అవకాశాలు మంత్రి ఆతిషికే ఉన్నాయి. ప్రస్తుత కేబినెట్‌లో ఆమె అయిదు మంత్రిత్వ శాఖలను పర్యవేక్షిస్తోన్నారు. మహిళా శిశు సంక్షేమం, విద్య, పర్యాటకం, ఆర్ట్స్, కల్చర్, లాంగ్వేజ్, పబ్లిక్ వర్క్స్, విద్యుత్ శాఖల మంత్రిగా ఉన్నారు. కేజ్రీవాల్ జైలులో ఉన్నప్పుడు చురుగ్గా వ్యవహరించారు. బీజేపీ ఆరోపణలను సమర్థవంతంగా తిప్పికొట్టగలిగారు.

కైలాష్ గెహ్లోట్..

మరో మంత్రి కైలాష్ గెహ్లోట్ పేరు కూడా వినిపిస్తోంది. న్యాయ, శాసన సభా వ్యవహారాలు, రవాణా, పరిపాలన సంస్కరణలు, ఐటీ, రెవెన్యూ, ఆర్థికం, ప్లానింగ్ మంత్రిత్వ శాఖలు ప్రస్తుతం కైలాష్ గెహ్లోట్ పర్యవేక్షణలో ఉన్నాయి.

సౌరభ్ భరద్వాజ్..

మరో మంత్రి సౌరభ్ భరద్వాజ్ పేరు కూడా విస్తృతంగా వినిపిస్తోంది. విజిలెన్స్, సర్వీసులు, ప్రజారోగ్యం, పరిశ్రమలు, పట్టణాభివృద్ధి, నీటి పారుదల, వరద నియంత్రణ, మంచినీటి సరఫరా శాఖలకు ఆయన మంత్రిగా వ్యవహరిస్తోన్నారు.

గోపాల్ రాయ్..

మరో సీనియర్ నేత, మంత్రి గోపాల్ రాయ్ పేరు ప్రచారంలో ఉంది. ఢిల్లీ అభివృద్ధి, సాధారణ పరిపాలన, పర్యావరణం, అటవీ, దేశ రాజధాని పరిధిలో వన్యప్రాణుల సంరక్షణ మంత్రిత్వ శాఖలు ఆయన చేతిలో ఉన్నాయి. వీళ్లందరూ కూడా అరవింద్ కేజ్రీవాల్‌కు అత్యంత నమ్మకస్తులే. ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భావం నుంచి అందులో కొనసాగుతున్న వాళ్లే.

2 ఎకరాలు.. 2 లక్షల కోట్లు.. చంద్రబాబుపై యాంకర్ శ్యామల ఫైర్





అమరావతి: వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు సినీ పరిశ్రమకు గట్టి వాయిస్‌గా నిలబడిన వారిలో యాంకర్ శ్యామల ఒకరు. వైఎస్ కుటుంబంతో సత్సంబంధాలు ఉండటంతో జగన్‌కు గట్టి మద్దతుదారుగా వ్యవహరిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు 2024లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచారం చేశారు. ప్రస్తుతం ఏపీలో టీడీపీ – జనసేన– బీజేపీ కూటమి అధికారంలోకి రావడంతో శ్యామల సైలెంట్ అయ్యారు. అయితే ఆమె సేవలను గుర్తించిన జగన్ తాజాగా శ్యామలకు కీలక బాధ్యతలు అప్పగించారు. ఆ వివరాల్లోకి వెళితే.. తన షోలు, సినిమా ఈవెంట్లు, సినిమాల్లో చిన్నాచితకా ఈవెంట్లతో మంచి పాపులారిటీ సంపాదించారు శ్యామల. క్లీవేజ్ షోకు దూరంగా సాంప్రదాయబద్ధంగా కనిపించేవారు. పెళ్లయి, ఓ బిడ్డకు తల్లయినా శ్యామల అందం కొంచెం కూడా తగ్గలేదు. తన భర్త నరసింహారెడ్డి వైసీపీకి మద్దతుదారు కావడంతో ఆమె కూడా ఆయన అడుగుజాడల్లోనే నడిచారు. వైఎస్ కుటుంబంతో శ్యామల ఫ్యామిలీకి సన్నిహిత సంబంధాలున్నాయి. జగన్, షర్మిల పాదయాత్రలలో నరసింహారెడ్డి, శ్యామల కనిపించిన సంగతి తెలిసిందే. జగన్మోహన్ రెడ్డికి వీరాభిమాని అయిన శ్యామల.. ఏపీ అసెంబ్లీ ఎన్నికలు 2024లో వైసీపీ తరపున ప్రచారం చేశారు . ఈ సందర్భంగా ఓ ఛానెల్‌లో మాట్లాడుతూ .. ముసలి తోడేలు, గుంట నక్క కథ చెప్పింది. ఇది పరోక్షంగా చంద్రబాబు , పవన్ కళ్యాణ్‌లను ఉద్దేశించినదేనంటూ రెండు పార్టీ శ్రేణులు భగ్గుమన్నాయి. తీరా ఎన్నికలు ముగిసి కూటమి అధికారంలోకి రావడంతో తనకు బెదిరింపులు వస్తున్నాయని, చాలా భయమెస్తోందని తనను బతకనీయండి అన్నా అంటూ శ్యామల ఓ వీడియో రిలీజ్ చేశారు. ఎన్నికల్లో ఘోర ఓటమి తర్వాత వైసీపీ ప్రక్షాళనపై దృష్టిపెట్టిన వైఎస్ జగన్ .. పార్టీ కమిటీలు, అనుబంధ సంఘాల కార్యవర్గాలను మారుస్తున్నారు. తాజాగా పార్టీ వాయిస్‌ని బలంగా వినిపించే వారికి కీలక బాధ్యతలు కట్టబెడుతున్నారు జగన్. దీనిలో భాగంగా కొత్తగా నలుగురిని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధులుగా నియమించారు. వారే భూమన కరుణాకర్ రెడ్డి, జూపూడి ప్రభాకర్ రావు, ఆర్కే రోజా, యాంకర్ శ్యామల. దీనిపై స్పందించిన శ్యాంకర్. తనను పార్టీ అధికార ప్రతినిధిగా నియమించినందుకు వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇలా పదవి దక్కిందో లేదో వెంటనే యాక్షన్‌లోకి దిగిపోయారు శ్యామల. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ప్రజలకు సాయం చేసే విషయంలో జగన్‌మోహన్ రెడ్డిపై పిల్లికి కూడా బిచ్చం వేయని చంద్రబాబు, నారా లోకేష్‌ల సన్నాయి నొక్కులు చూస్తుంటే నవ్వాలో ఏడ్వాలో అర్థం కావడం లేదన్నారు. 2 ఎకరాల నుంచి రూ.2 లక్షల కోట్లకు పైగా సంపాదించుకున్న చంద్రబాబు తన రాజకీయ జీవితంలో ఎంతమందికి సాయపడ్డారని శ్యామల ప్రశ్నించారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన ప్రతీకార దాడుల్లో నష్టపోయిన 200 మందికి పైగా బాధిత కుటుంబాలకు వైఎస్ జగన్ సాయాన్ని అందించారని ఆమె తెలిపారు. విశాఖలోని ఓ ఫార్మా కంపెనీలో జరిగిన పేలుడులో 17 మంది చనిపోతే.. ఒక్కొక్క కుటుంబానికి రూ.5 లక్షలు, గాయపడ్డ 41 మందికి లక్ష చొప్పున జగన్ సాయం అందించారని శ్యామల వెల్లడించారు. విజయవాడలోని వరద బాధితులకు ఇప్పటికీ సాయం అందుతోందని, పులివెందులోని వెంకటప్ప స్కూల్‌లో ఎంతో మంది పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. మరి శ్యామల వ్యాఖ్యలకు టీడీపీ నుంచి ఎలాంటి కౌంటర్ వస్తుందో వేచి చూడాలి.

విశ్వేశ్వరయ్య విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే 'నాయిని'

హన్మకొండ, సెప్టెంబర్ 15, ప్రభాత సూర్యుడు ప్రతినిధి : సాంకేతిక రంగంలో విప్లవాలు సృష్టించి భారత దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కొనియాడారు. ఇంజనీర్స్ డే (విశ్వేశ్వరయ్య జయంతి) ను పురస్కరించుకొని హనుమకొండలోని వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన విగ్రహానికి ఇంజనీర్ అధికారులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇంజనీర్లకు శుభాకాంక్షలు తెలియజేసి మహానగర అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్న ఇంజనీర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకమండలి సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, ధర్మ శ్రీనివాస్ రెడ్డి, ఏ.కృష్ణా రావు, ఏఈ లు శంకరయ్య, ఇజిగిరి, సంఘనాయకులు చంద్రశేఖర్, శ్రీనివాస్ రావు, రిటైర్డ్ ఇంజనీర్లు శ్రీనివాస్ రావు, వెంకట్ రెడ్డి, సహచరులు తదితరులు పాల్గొన్నారు.

ఎంబిబిఎస్, బిడిఎస్ అడ్మిషన్ల జీవో 33

వెంటనే రద్దు చేయాలి

బిఆర్ఎస్వి సిద్దిపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పడిగే ప్రశాంత్ ముదిరాజ్

సిద్దిపేట అర్బన్ - ప్రభాత సూర్యుడు: ఎంబిబిఎస్, బిడిఎస్ అడ్మిషన్ల కోసం తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 33 పై చిచ్చు రాజుకుంటోంది. ఇప్పటికే ప్రభుత్వ ఉత్తర్వులను బిఆర్ఎస్వి తప్పు పట్టింది. తెలంగాణ స్థానికత కలిగిన విద్యార్థుల ప్రయోజనాలను దెబ్బతీసేలా ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నాయని పడిగే ప్రశాంత్ ముదిరాజ్ ఆరోపించారు.తాజాగా ఎంబిబిఎస్, బిడిఎస్ ప్రవేశాలకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన జీ.వో 33 బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన. ప్రభుత్వం అనాలోచితంగా తెచ్చిన జీవో వల్ల తమ పిల్లలు వైద్య విద్య చదివే అవకాశాలు కొల్పోతున్నట్లు హైదరాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాలకు చెందిన పేరెంట్స్ ఆందోళన వ్యక్తం చేశారు. నాలుగేళ్ల నిబంధన వల్ల తెలంగాణలో పుట్టిన పిల్లలు తెలంగాణలో నాన్ లోకల్ కావడం బాధగా ఉందని తల్లిదండ్రులు వాపోయారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల స్వరాష్ట్రంలో తెలంగాణ బిడ్డలు ఎంబీబీఎస్, బిడీఎస్ చదివే అవకాశం కోల్పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలని, ప్రభుత్వం మీద ఒత్తిడి తెస్తాం అని అన్నారు . తెలంగాణ విద్యార్థులకు తీవ్ర నష్టం చేసే జి.వో 33 పై పోరాటం చేస్తామని పడిగే ప్రశాంత్ ముదిరాజ్ అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా న్యాయ పోరాటానికి సైతం వెనకాడబోమని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు, విద్యార్థులు ఆందోళన చెందవద్దని, ఈ విషయంలో బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు.

గణేష్ నిమజ్జన కార్యక్రమానికి పటిష్ట బందోబస్తు

సిద్దిపేట అర్బన్ - ప్రభాత సూర్యుడు: సిద్దిపేట జిల్లాలో సెప్టెంబర్ 16, 17 వ తేదీ సోమవారం మంగళవారం నాడు జరగనున్న గణేష్ నిమజ్జన కార్యక్రమం సందర్భంగా జరిగే శోభయాత్ర రూట్ లు మరియు నిమజ్జన ప్రదేశాలైన సిద్దిపేట పట్టణం కోమటి చెరువు, ఎర్ర చెరువు, గజ్వేల్ పట్టణం పాండవుల చెరువు, ప్రజ్ఞాపూర్ ఊర చెరువు, దుబ్బాక రామసముద్రం చెరువు, హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు, చేర్యాల కుడి చెరువుల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తుతోపాటు, పోలీసుపరంగా అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని జరిగిందని కమిషనర్ మేడమ్ పేర్కొన్నారు. వినాయక శోభయాత్రలో డీజేల వినియోగంతోపాటు బాణాసంచా కాల్చడంపై నిషేధం విధించామన్నారు. అదేవిధంగా నిమజ్జనం కొరకు నిర్వహించే శోభాయాత్రలో పాల్గొనే భక్తులు దేవునిపై భక్తి శ్రద్ధలు భజన కార్యక్రమాలు నిర్వహించుకుంటూ కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు శోభయాత్ర జరుగు ప్రదేశాలలో సీసీ కెమెరాల పరివేక్షణలో మరియు నిమజ్జనం ప్రదేశంలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వినాయక మండపాల అన్నిటికీ జియో ట్యాగింగ్ చేయడం జరిగింది. వినాయక శోభయాత్ర ఎక్కడ నుండి ఎక్కడికి వెళుతుంది జిపిఎస్ సిస్టం ద్వారా కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ప్రజలు ప్రజాప్రతినిధులు యువకులు వినాయక శోభయాత్రను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. చెరువులు కుంటలు పొంగిపొర్లుతున్నందున చిన్నపిల్లలతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విద్వేషపూరిత నినాదాలు, ప్రసంగాలు చేయడం లేదా పాటల వినియోగం వంటి చర్యలకు పాల్పడరాదని తెలిపారు. ఇట్టి నియమాలు ఉల్లంఘించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలంతా భక్తి శ్రద్ధలతో, మతసామరస్యాన్ని కాపాడుతూ ప్రశాంత వాతావరణంలో నిమ్మజ్జన కార్యక్రమం నిర్వహించుకోవాలని సూచించారు. వాహనదారులు పోలీసుల సూచనలు పాటించి ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్ల ద్వారా వెళ్లాలని సూచించారు.

ఓరుగల్లు చెరువుల పరిరక్షణకు 'వాడ్రా' కావాలి

విసికె పార్టీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో డిమాండ్

హన్మకొండ, సెప్టెంబర్ 15, ప్రభాత సూర్యుడు ప్రతినిధి : వరంగల్ చెరువుల పరిరక్షణ కోసం వాడ్రాను ఏర్పాటు చేయాలని, భద్రకాళి, వడ్డేపల్లి చెరువులలో కట్టిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం హన్మకొండలోని అదాలత్ సెంటర్ అమరుల స్థూపం వద్ద విసికె పార్టీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పౌర సమాజ ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.జిలుకర శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రొ.ఎర్రగట్టు స్వామి మాట్లాడుతూ వరంగల్ చెరువుల రక్షణ కోసం హైడ్రా తరహాలో వాడ్రా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కోండ్ర నర్సింగరావు మాట్లాడుతూ భద్రకాళి చెరువులో కట్టిన అక్రమ నిర్మాణాలను తొలగించాలన్నారు. నాళాలను ఆక్రమించడంతో ప్రజలు వరద ముంపుకు గురవుతున్నారని ఆక్రమణలను తొలగించి ప్రజలను ముంపు బారినుండి విముక్తులను జేయాలన్నారు. డా.తిరుణాహరి శేషు మాట్లాడుతూ వరంగల్ జిల్లాను అక్రమ కబ్జాదారుల నుండి కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కబ్జాలకు సహకరించిన అధికారులను అరెస్టు చేయాలని సాయిని నరేందర్ డిమాండ్ చేశారు. భద్రకాళి, వడ్డేపల్లి, అగర్తల చెరువులను పునర్జీవింప చేయాలని డా.చింతం ప్రవీణ్ డిమాండ్ చేశారు. డా.జిలుకర శ్రీనివాస్ మాట్లాడుతూ భద్రకాళి చెరువు శిఖం భూములు, బఫర్ జోన్ భూములలో కట్టిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని హైకోర్టు తీర్పు ఇచ్చింది అని గుర్తు చేశారు. కార్పొరేషన్ అధికారులు భద్రకాళి కబ్జాదారుల కోసం పని చేస్తున్నారని ఆరోపించారు. వాడ్రాను ఏర్పాటు చేసి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చెరువులు, కుంటలు, వాగులు, నాలాలు, పార్కులను, ప్రభుత్వ స్థలాలను కాపాడాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొ. ఎర్రగట్టు స్వామి, డా.తిరుణహరి శేషు, కోండ్ర నర్సింగరావు, డా.వెంగళ్ రెడ్డి, సాయిని నరేందర్, డా.చింతం ప్రవీణ్, తాడిశెట్టి క్రాంతి కుమార్, గాజాల గోవర్ధన్, మల్యాల కృష్ణ, చుంచు రాజేందర్, మాడ్గుల నర్సయ్య, సాధు కుమార స్వామి, బి.కృష్ణస్వామి, సింగారపు రవిప్రసాద్, పరశరాములు, ఎబినైజర్, వస్కుల రవీందర్, గుగులోతు సాగర్, చుంచు రాజేందర్, రామచందర్ అంకేశ్వరం, కన్నాల రవి తదితరులు పాల్గొన్నారు.

సాగునీరు అందించి ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలి

యుద్ధ ప్రాతిపదికన సాగర్ ఎగువన పడిన గండిని పూడ్చాలి

కల్లూరు -ప్రభాత సూర్యుడు: డివిజన్ పరిధిలోని మధిర బ్రాంచ్ కాల్వ పరిధిలో వానాకాలంలో సాగుచేసిన వరి పైరుకు సాగునీరు అందించి పంటను కాపాడాలని పలువు రు రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని చండుపట్ల గ్రామంలో సాగునీరు లేక ఎండిపోతున్న పరిపాలన రైతులు చూపించారు .... గత తుఫాన్ల ప్రభావంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో వరి పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా బయటకు వెళ్లాయని రైతులు తెలిపారు మరి చిరు పొట్ట దశలో ఉన్నదని ఈ దశలో సాగునీరు అందించకపోతే పంట పొలాలు ఎండిపోయి తీవ్రంగా నష్టం వాటిల్లుతుందని చెండుపట్ల గ్రామానికి చెందిన రైతులు జక్కంపూడి కిషోర్ వల్లపనేని రవి , దొడ్డపనేని రవి, వల్లపునేని శ్రీనివాసరావు లు తెలిపారు.. ఇప్పటికే పంట పొలాల్లో సాగునీరు లేక నెరలిచ్చాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ రాష్ట్రంలో గుడిమేరు గండ్లు పడితే అక్కడి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన గండ్లు పూడ్చటం జరిగిందని అన్నారు. సాగర్ ఎడమకాలపై ఎగువన పడ్డ గండిని జనవరిలో శాఖ అధికారులు ఆధునిక మిషనరీ అదనంగా వినియోగించి సత్వరమే గండ్లను పూడ్చాల్సిన అవసరం ఉందన్నారు

.. సాగర్ కాలువ ద్వారా కొద్ది రోజుల్లో నీరు అందించకపోతే

తిరుపతి దశలో ఉన్న వరి పైరు ఎండిపోయే స్థితికి చేరుకుంటుందన్నారు .. దీంతో రైతులు పంట ఎండిపోవటంతో భారీగా నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల, పొంగులేటిలు ఉన్నారని సాగర్ ఎడమ కాలువ చివర్నగల ఆయుకట్టు భూములకు ఈ దశలో నీరు అంత పోతే వరి పంట పూర్తిగా దిగుబడి తగ్గుతుందని తెలిపారు. మండలంలోని చంద్రుపట్ల లింగాల , ఎర్ర బోయినపల్లి, వాచ్య నాయక్ తాండ, రఘునాథ బంజర, చెన్నూరు, తదితర గ్రామాల్లో సాగరాయకట్టు కింద పంటలు సాగునీరు లేక ఎండిపోయే దశకు చేరుకుంటున్నాయని అన్నారు. తమ పైర్లకు సాగునీరు అందించే విషయంలో చెరువులు, కుంటలు వాగులు కూడా అందుబాటులో లేవన్నారు...

... జ లవనుల శాఖ అధికారులు , మంత్రులు రైతాంగ అవస్థలను దృష్టిలో పెట్టుకొని ... సాగునీరు అందించే విషయంలో ప్రత్యేక చొరవ చూపాల్సిన అవసరం ఉందన్నారు ఈ కార్యక్రమంలో రైతులు వైకుంఠపు కృష్ణారావు, పోట్రు వీరభద్రం, దొడ్డపనేని వెంకటేశ్వరావు, నెల్లూరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల ప్రారంభోత్సవానికి రండి...!

సీఎం హోదాలో నియోజకవర్గానికి వస్తే అభివృద్ధికి బాటలు పడతయ్

నియోజకవర్గానికి గతంలో మంజూరైన అభివృద్ధి పనులను, పథకాలను స్వయంగా సమీక్షించండి

రాజకీయాలకు ఇది సమయం కాదు అభివృద్ధిని ముందుకు నడిపించండి

ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ రాసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట, సెప్టెంబర్ 15, ప్రభాత సూర్యుడు ప్రతినిధి : అత్యాధునిక హంగులతో నిర్మించిన జిల్లా ఆసుపత్రి, మెడికల్ కాలేజీ నియోజకవర్గ ప్రజలకు వరమని నర్సంపేట బీఆరెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మెడికల్ కళాశాల సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జరగాలన్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఆయన ప్రారంభిస్తే నియోజకవర్గ అభివృద్ధికి ఇంకా ఏమేం కావాలో స్వయంగా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు.

ఈ మేరకు ఆదివారం సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ పంపారు. లేఖ సారాంశం...

స్వరాష్ట్ర స్వప్నం సాకారం, తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి నిరంతరమైంది. పోరాడి తెచ్చుకున్న రాష్ట్రం ప్రజల ఆశలు నెరవేర్చే విదంగా, విద్యార్థుల భవిష్యత్ ను బంగారుమయంగా తీర్చిదిద్దే క్రమంలో కేసీఆర్ నాయకత్వంలో నేను శాసనసభ్యుడిగా ఉన్న సమయంలో ఆయనతో నాకు ఉద్యమకాలం నుండి ఉన్న అనుబందంతో నర్సంపేటకు మెడికల్ కళాశాలను మంజూరు చేయించడం జరిగింది. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగల్ జిల్లాకు కేటాయించబడిన మెడికల్ కళాశాలను నర్సంపేట పట్టణంలో నిర్మించి అనుమతులు జారీ చేయడం

జిల్లా దవాఖానా పూర్తి చేయడం జరిగింది.

ఇటీవల నేషనల్ మెడికల్ కౌన్సిల్(ఎన్ఎంసి) ఈ సంవత్సరమే 50 అడ్మీషన్లతో కూడిన అనుమతులు ఇవ్వడం శుభసూచకం. నియోజకవర్గ ప్రజలకు విద్యాపరంగా అత్యంత గౌరవాన్ని తెచ్చిపెట్టింది.

నర్సంపేటలో అన్ని రకాల రెసిడెన్సియల్ విద్యా సంస్థలు అందుబాటులో ఉన్నాయి. ఎంబిఎ, ఎంసిఎ, ఇంజనీరింగ్ కళాశాలలు అనేక బీఈడి, ఎంఈడి విద్యాసంస్థలు, స్కిల్ సెంటర్స్ ఉన్నాయి. నర్సంపేటలో అత్యున్నత ప్రమాణాలతో గుర్తుంపుపొందిన డిగ్రీ కళాశాల ఉంది. ఈ నియోజకవర్గం ఎడ్యుకేషన్ హబ్ గా విరజిల్లాలంటే మెడికల్ విద్య సైతం అందుబాటులోకి వస్తే వంద శాతం అన్ని రకాల ఎడ్యుకేషనల్ సంస్థలు ఉన్నట్టు అవుతుందనే ప్రత్యేక విజ్ఞప్తితో మెడికల్ కళాశాల మంజూరు చేయించడం జరిగింది. ఇప్పటికే వంద కోట్ల రూపాయలతో అన్ని వసతులతో ఆసుపత్రి నిర్మాణం, 50 అడ్మిషన్లతో అన్ని వసతులతో కూడిన మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తి అయింది.

మెడికల్ కళాశాలకు సంబందించి భవిష్యత్తులో 150 అడ్మీషన్లకు పెంపు చేసుకునే అవకాశం ఉంటుంది.పీజీ కళాశాల కూడా రావాల్సి ఉంటుంది. మెడికల్ కళాశాల ప్రణాళికలో బాగంగా నర్సింగ్ కళాశాల కూడా మంజూరు అయిందని,

నర్సింగ్ కళాశాలకు శాశ్వత బిల్డింగ్, ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, సహాయ సిబ్బందికి సంబందించిన రెసిడెన్సియల్ భవనాలు, జరగబోయే సీట్ల పెంపు కోసం రెసిడెన్సియల్ హాస్టళు ,,లాబ్ లతో పాటు ఇతర వసతుల కోసం కేసీఆర్ ప్రభుత్వంలో జీవో -83 ద్వారా మరో 183 కోట్లు మంజూరు చేసి ఉంది. ముఖ్యమంత్రి హోదాలో మీరు నర్సంపేటకు వచ్చి మీ చేతుల మీదుగా మెడికల్ కళాశాల ప్రారంభించడం వల్ల నర్సంపేట అభివృద్ధికి కావాల్సిన డిమాండ్లు నెరవేరుతాయనే ఆశాభావం ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే మరో 183కోట్ల నిదులు తెచ్చాను. నిర్మాణంలో ఉన్న పనులు కాకుండా కొత్త పనులకు టెండర్లు పిలవాల్సిన అవసరం ఉంది. నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్ హెచ్ ఎం) నిదులతో ముందుకు వెలుతున్నాం కాబట్టి అరవై శాతం కేంద్ర ప్రభుత్వం, నలభై శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలి కాబట్టి మీరు టెండర్లు ఇప్పటికే పిలవాల్సిన అవసరం ఉండేది. ఇప్పటికే 9 నెలల సమయం వృదా అయింది. దాదాపు కొన్ని అంతస్తుల నిర్మాణం ఇప్పటికే పూర్తి కావాల్సి ఉంది. దానికి సంబందించిన భూమి కూడా గతంలోనే కల్పించటం జరిగింది. వరంగల్ జిల్లాకు సంబందించి నర్సంపేట నియోజకవర్గానికి ప్రత్యేకంగా 57 రకాల ఉచిత పరీక్షల కేంద్రం (తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్) కూడా ఏర్పాటు చేసాం. అది పేద ప్రజలకు సేవలందిస్తూ ఉంది.

జిల్లా ఆసుపత్రి రావటంతో ఇంతకుముందు ఉన్న సివిల్ ఆసుపత్రిని ఎత్తివేస్తం అనే అంశంపై ప్రభుత్వంలో చర్చ జరుగుతున్నట్టు తెలిసింది. సివిల్ ఆసుపత్రిని ప్రజల సౌకర్యార్థం నర్సంపేట నియోజకవర్గానికి చాలా దూరంలో ఉన్న గిరిజన ప్రాంతమైన నెక్కొండ పట్టణానికి తరలిస్తామని నాడు వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న తన్నీరు హరీశ్ రావు ప్రకటన చేశారు. తద్వారా గిరిజన ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించిన వారమవుతాము. దీనితో పాటు దుగ్గొండి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలని కోరుతున్నాం. నియోజకవర్గంలో 53 పల్లె దవాఖానాలు బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరు చేయటం జరిగింది. 29 దవాఖానాలు పూర్తి చేసి సేవలందిస్తున్నాయి. మిగతావి కూడా పూర్తి చేసేందుకు నిధులు విడుదల చేయాలి. వాటికి సంబందించిన పెండింగ్ బిల్లులు కూడా ప్రభుత్వం త్వరితగతిన చెల్లించాల్సిన అవసరం ఉంది. వీటితో పాటు నర్సంపేట పట్టణానికి కూడా మూడు బస్తీ దవాఖానాలు మంజూరు చేయటం జరిగింది. రెండు పూర్తి చేసాం. మిగతాది కూడా పూర్తి చేయాలి. మెడికల్ కళాశాల సహాయ సిబ్బంది నియామక విషయంలో కొన్ని అవకతవకలు జరిగాయని పలు పత్రికల్లో వార్తలు ప్రచురితమయ్యాయి. దీనిపై విచారణ జరిగేలా జిల్లా కలెక్టర్ కు తగు ఆదేశాలు ఇస్తారని ఆశిస్తున్నాం. ఏది ఏమైనప్పటికి నర్సంపేట జిల్లా కేంద్రం కాకున్నప్పటికీ మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసాం. ప్రపంచంలో 8 అతిపెద్ద మంచినీటి సరస్సులో ఒకటైన పాకాల సరస్సు, అభయారణ్యం దగ్గరలో చరిత్ర కలిగిన ప్రదేశంలో ఈ మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడం రాష్ట్రంలోనే ప్రథమం. ఇతర రాష్ట్రాల నుండి ఇక్కడ అడ్మీషన్ పొందుటకు విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు ఇది శుభ సూచకం. ఇంత మంచి వాతావరణంలో మెడికల్ కళాశాలను మరింత గొప్పగా తీర్చిదిద్దడంలో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా మీ పాత్ర ఉండాలని, దానికి సంబందించి, నియోజకవర్గంలో మిగతా అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహిస్తారని నియోజకవర్గ ప్రజలు ఆశిస్తున్నారు. నాడు గొప్ప సంకల్పం, ఆశయం కోసం నర్సంపేటకు మెడికల్ కళాశాల ఇవ్వటం జరిగింది. మెడికల్ కళాశాల నిర్మించే క్రమంలో స్థలం విషయంలో సెంటు భూమి కూడా ప్రభుత్వ స్థలాలు లేకుండా సమైక్య పాలకులు నియోజకవర్గాన్ని తయారు చేసారు. ఇది విమర్శలకు పోయే సందర్భం కాదు, రాజకీయాలు చేసే సందర్భం అంతకన్నా కాదు. నర్సంపేట వాస్తవ్యులు, ప్రముఖ పారిశ్రామిక వెత్త దొడ్డా మోహన్ రావు ఆసుపత్రి నిర్మాణం కోసం పెద్ద మనసుతో ముందుకు వచ్చి భూమిని అందించి విశేషమైన కృషి చేసారు. వారిని కూడా మెడికల్ కళాశాల ప్రారంభోత్సవానికి ఆహ్వానించి సరైన గౌరవాన్ని ఇవ్వాలని కోరుతున్నాం. భూములు ఇచ్చేందుకు సహకరించిన రైతు కుటుంబాలకు, స్థానికులకు ఉపాది, ఉద్యోగ అవకాశాలు కల్పించి గౌరవించుకోవాల్సిన అవసరం ఉంది. మీరు నర్సంపేటకు రావటం ద్వారా వీటికి పరిష్కారం దొరుకుతుందని ప్రజలు ఆశిస్తున్నారు. మెడికల్ కళాశాల అంటే ఒక జాతీయ స్థాయి విద్యాసంస్థ దీని ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రావటం గౌరవప్రదంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు, ఎదురు చూస్తున్నారు. నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.

ఉప్పొంగిన భక్తిభావం... ఊరూ..వాడా గణపయ్య నామం

వరంగల్, సెప్టెంబర్ 15, ప్రభాత సూర్యుడు ప్రతినిధి : ఊరు వాడ ఎక్కడజూసినా గణపతి నామ స్మరణమే. ఆదిదేవునికి తొలి పూజలు, హోమాలు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నగరం అంతా గణపతి నామ స్మరణంతో మారుమ్రోగింది.

ఆదివారం జిల్లా వ్యాప్తంగా పూజలు మిన్నంటాయి. నవరాత్రులు ఆఖరి రోజు కావడంతో వినాయక మండపాల్లో భక్తులు బారులుతీరారు. మహిళామణులు ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించి ప్రాణికోటి సుభిక్షంగా ఉండాలని, వానలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండి సుఖ సంతోషాలతో ఉండాలని ఆ బొజ్జ గణపయ్యను వేడుకున్నారు. భారత దేశంలో బహిరంగంగా ఒక సామాజిక ఉత్సవంగా వినాయక చవితి నవరాత్రులను నిర్వహించడం అన్నది మాత్రం స్వాతంత్ర్యోద్యమ సమయంలో భారతీయుల ఐక్యతా చిహ్నంగా నిర్వహించడం ఆరంభమైంది. ఇందుకు స్వాతంత్ర్యం నా జన్మ హక్కు అని నినదించిన లోకమాన్య బాలగంగాధర్ తిలక్ కారణం. 1894లో మహారాష్ట్ర పుణె కేంద్రంగా సర్వ జనైఖ్య గణేశ్ ఉత్సవాలకు ఆయన పిలుపునిచ్చారు.

ఆయన పిలుపు మేరకు ఒక సామాజిక ఉద్యమంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఆరంభమయ్యాయి. అలా మొదలైన గణేష్ చతుర్థి ఉత్సవాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. ప్రతీ సంవత్సరం భాద్రపద మాసం శుక్లపక్ష చవితి రోజున దేశవ్యాప్తంగా ఈ పండగను అంగరంగ వైభవంగా ప్రజలు జరుపుకొంటారు. తొమ్మిది నుంచి పదకొండు రోజుల పాటు గణేశ్ ఉత్సవాలు కొనసాగనున్నాయి. ఆది దంపతుల(శివ, పార్వతులు) మొదటి కుమారుడ్కెన గణపతిని పూజించనిదే ఏ పనీ ప్రారంభించరు. గణనాథుడి ఉత్సవాలు ఒక్క భారతదేశంలోనే కాదు.. విదేశాల్లో సైతం జరుపుకుంటారు. ఇంకా చెప్పాలంటే.. ముస్లిం దేశాల్లో కూడా జరుపుకుంటారు. జపాన్, థాయ్‌లాండ్, శ్రీలంక దేశాలతోపాటు ముస్లింలు అత్యధిక సంఖ్యలోనున్న ఇండోనేషియాలోసైతం గణపతి పూజలందుకుంటున్నారు. 270 మిలియన్ల జనాభా కలిగిన ఆ దేశంలో 87 శాతం మంది ముస్లింలే. వారంతా విఘ్నేశ్వరుడిని పూజిస్తారు.